# అమెరికాలో భారీ వర్షాలు..

## కార్ల నీట మునిగి పలువురు మృతి

**వాషింగ్టన్ :** అగ్ర రాజ్యం అమెరికాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దంచికొడుతున్న వర్షాల కారణంగా వరదలు ముంచెత్తాయి. వర్షంతో పాటుగా భారీ గాలులు వీస్తున్న కారణంగా పలు భవనాలు, ఆస్తులు ధ్వంసం అవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా ఇప్పటికే తొమ్మిది మంది చనిపోయినట్టు అధికారులు చెబుతున్నారు. దీంతో, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ఆదేశాలు జారీ చేశారు.) అమెరికాలో భారీ తుఫాన్ల కారణంగా వరదలు ముంచెత్తాయి. వర్షాల కారణంగా కెంటుకీలో ప్రాణనష్టం జరిగింది. కెంటుకీలో గడిచిన 48 గంటల్లో రికార్డ్ స్థాయిలో వర్షం కురిసింది. వరదలు కారణంగా ఇప్పటి వరకు తొమ్మిది మంది చనిపోయారని అధికారులు తెలిపారు. కార్లు నీటిలో చిక్కుకుని మునిగిపోవడంతో వీరు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉన్నట్టు సమాచారం. అంతేకాకుండా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు 39,000 ఇళ్లల్లో విద్యుత్ నిలిచిపోయింది. దీంతో పలుచోట్ల అంధకారం అలుముకుంది. పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని కెంటుకీ గవర్నర్ తెలిపారు. వర్జీనియా , పశ్చిమ వర్జీనియా, టేనస్సీలో కూడా వరదలు సంభవించాయి. ఇదిలా ఉండగా.. కొద్దిరోజుల పాటు వర్షాలు, భారీ స్థాయిలో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. మరోవైపు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా వరదలపై సమీక్షిస్తున్నారు. ఇక, వరదల్లో చిక్కుకున్న వారిని రెస్క్యూ టీమ్స్ కాపాడుతున్నాయి. సహాయక చర్యలను సమన్వయం చేయడానికి ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి అధికారం ఇచ్చారు. ఫెడరల్ నిధులు వినియోగించి అధికారులు సహాయక చర్యలు చేపట్టాలని ట్రంప్ ఆదేశించారు. ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు.

# పాములు, మొసళ్లు దాటుకుంటూ అమెరికాకు..

**మొదటిపేజీ తరువాయి..** మొసళ్లను దాటుకుని తాను చేసిన ప్రయాణాన్ని తలచుకుని ఉద్వేగానికి లోనయ్యాడు. మూడో విడతలో భాగంగా 112 మంది భారతీయులు ఆదివారం రాత్రి 10 గంటలకు అమెరికా సైనిక విమానంలో అమృత్‌సర్ చేరుకున్నారు. ఇందులో వచ్చిన పంజాబీ వాసి మన్‌దీప్ సింగ్ తన అనుభవాలను పంచుకున్నాడు. అమెరికా వెళ్లడానికి తాను ఓ ఏజెన్సీని సంప్రదించగా చట్టపరంగా తీసుకెళ్తానని నమ్మించి రూ.40లక్షలు వసూలు చేశారని వాపోయాడు. తర్వాత వారు చెప్పినట్లుగా కాకుండా ట్రావెల్ ఏజెంట్ తనను ప్రమాదకరమైన డంకీ మార్గంలో తీసుకువెళ్లాడని గుర్తుచేసుకున్నాడు.

మొదట అమృత్‌సర్ నుంచి విమానంలో ఢిల్లీకి తీసుకెళ్లి.. అక్కడి నుంచి ముంబయి, నైరోబీ, ఆమ్‌స్టర్‌డామ్ మీదుగా సురినామ్ చేరుకున్నట్లు వివరించాడు. అక్కడి నుంచి ఓ చిన్న, ఇరుకైన వాహనంలో తనలాంటి మరికొంతమందిని ఎక్కించి గయానాకు తీసుకెళ్లారన్నాడు. ఆ మార్గంలో రోజుల తరబడి ఆహారం లేకుండా.. పనామా అడవుల్లో, కాలువల్లో ప్రమాదకర పాములు, మొసళ్లను దాటుకుంటూ తమ ప్రయాణం సాగిందని పేర్కొన్నాడు. దీని గురించి ప్రశ్నిస్తే చంపేస్తామని ఏజెంట్ బెదిరించారన్నాడు. అలా రోజుకు 12 గంటలు నడుస్తూనే ఉండేవాళ్లమని తెలిపాడు. కెన్యా, నెదర్లాండ్స్, గయానా, సురినామ్, కొలంబియా, పనామా, నికరగ్వా దేశాల మీదుగా అమెరికా చేరుకున్నట్లు తెలుపుతూ.. ప్రయాణానికి సంబంధించిన పలు వీడియోలను చూపించాడు.

అలా ఎన్నో కష్టాలను దాటుకుని ఈ ఏడాది జనవరి 27న మెక్సికోలోని టిజువానాకు చేరుకొన్నామన్నాడు. అక్కడి నుంచి యూఎస్‌లోకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న సమయంలో బోర్డర్ పెట్రోల్ అధికారులు తనను అరెస్ట్ చేశారని తెలిపాడు. అనంతరం విమానంలో తిప్పి పంపినట్లు చెప్పాడు. దీంతో అగ్రరాజ్యంలో స్థిరపడి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తాను కన్న కలలు పేక మేడల్లా కూలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశాడు.

# సచివాలయ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

**మొదటిపేజీ తరువాయి..** ఇబ్బందులు పడుతున్నారని.. వారి సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు ఉద్యోగులు.. తమ ఉద్యోగాలు.. కొన్ని నాలుగు శాఖలతో సమన్వయం కలిగి ఉన్నాయని.. కనీసం ఒక రోజు సెలవు కావాలంటే నలుగురు అధికారులను కలవాల్సి ఉందన్నారు.. ఇదో పెద్ద సమస్యగా మారిందన్నారు ఉద్యోగులు.. దివ్యాంగులైన ఉద్యోగులను ఫీల్డ్ కు వెళ్లే బాధ్యత తొలగించాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు.. అయితే, ఉద్యోగుల సమస్యలు అన్ని వివరంగా విన్నామన్నారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.. అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు.. ఈ నివేదిక ఆధారంగా రేషనలైజెషన్ పై నిర్ణయం ఉంటుందన్నారు మంత్రి డోల బాల వీరా.. జనేయ స్వామి. అధికారుల కమిటీ త్వరలోనే అన్ని విషయాలు చర్చించనుంది.. ఆ తర్వాత. రేషనైలేజేషన్ పై స్పష్టత రానుంది.. అసెంబ్లీలో ప్రభుత్వం ఇదే అంశంలో ప్రకటన చేసే అవకాశం ఉంది.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలతో రేషనలైజెషన్ పై చర్చలు జరిపాం.. 35 ఉద్యోగ సంఘ నేతలు హాజరు అయ్యారని తెలిపారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను.. పీఆర్సీ లో జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ లో పెట్టమని కొందరు కోరారు.. శాఖలో మార్పు చెయ్యాలని తెలిపారు.. సాధ్యాసాధ్యాలపై ఆలోచించి ముందుకు వెళ్తాం.. వీలు అయినంత త్వరలో శాఖల కేటాయింపు జరుగుతుంది. ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితి లేదు.. త్వరలో అధికారులు తో కమిటీ ఏర్పాటు చేస్తాం. పని భారం పెరిగే అవకాశం ఉన్న ఉద్యోగుల విషయంలో కూడా స్వేచ్ఛ ఉంటుంది.. శాఖల కేటాయింపు జరుగుతుందని వెల్లడించారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.

# ఐ.రా.స అంచనా..

**మొదటిపేజీ తరువాయి..** అంచనా వేసింది. చైనా జనాభా 2021 నుంచి క్రమంగా తగ్గుముఖం పట్టినట్లు ఐరాస వెల్లడించింది.

**2100 నాటికి చైనా కంటే రెండున్నర రెట్లు ఎక్కువ**

ప్రస్తుతం చైనా జనాభా 141 కోట్లని, 2054 నాటికి 121 కోట్లకు తగ్గుతుందని ఐరాస నివేదిక తెలిపింది. 2100 నాటికి అది 63.3 కోట్లకు పడిపోతుందని అంచనా వేసింది. 2100 నాటికి చైనా జనాభా కంటే భారత జనాభా రెండున్నర రెట్లు ఎక్కువ ఉంటుందని తెలిపింది. 2024-54 మధ్య చైనా జనాభాలో భారీ ఎత్తున తగ్గుదల నమోదవుతుందని ఐరాస నివేదిక పేర్కొంది. జపాన్, రష్యాలోనూ జనాభా వేగంగా దిగొస్తుందని వెల్లడించింది. ఐరాస నివేదిక అంచనా ప్రకారం 2024-54 మధ్య చైనా జనాభా 20 కోట్లు, జపాన్ జనాభా 2 కోట్లు, రష్యా జనాభా కోటి తగ్గనుంది. 2100 నాటికి చైనా జనాభా 78.6 కోట్లు తగ్గి 63 కోట్లకే పరిమితంకానుందని ఐరాస నివేదిక తెలిపింది.

**సంతాన సాఫల్యత రేటు పడిపోవడమే కారణం**

2024లో 820 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా 2080ల్లో గరిష్ఠానికి చేరుతుందని ఐరాస నివేదిక అంచనా వేసింది. వచ్చే 50-60 ఏళ్లలో ప్రపంచ జనాభా 1030 కోట్ల వద్ద గరిష్ఠానికి చేరుకుని అక్కడి నుంచి దిగొస్తూ ఈ శతాబ్దం చివరకు 1020 కోట్లకు తగ్గుతుందని తెలిపింది. సంతాన సాఫల్యత రేటు గణనీయంగా పడిపోవడమే జనాభా తగ్గడానికి కారణమని ఐరాస నివేదిక వివరించింది. చైనాలో సగటున ఒక్కో మహిళ తమ జీవితకాలంలో ఒకరికి మాత్రమే జన్మనిస్తున్నట్లు తెలిపింది. సంతాన సాఫల్యత రేటు 2.1 ఉండాలని, అప్పుడే ప్రస్తుత జనాభా అలాగే కొనసాగుతుందని ఐరాసలో జనాభా విభాగాధిపతి జాన్ విల్మోత్ తెలిపారు. 1.8 లేదా 1.5 కంటే తక్కువకు చేరితే జనాభా గణనీయంగా పడిపోతుందని పేర్కొన్నారు. చైనా సహా మరికొన్ని దేశాల్లో ప్రస్తుతం అదే జరుగుతోందని వివరించారు.

# సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలదే..

**మొదటిపేజీ తరువాయి..** ఖర్చు చేస్తున్నాం. కుటుంబ వ్యవస్థ మన దేశానికి అతిపెద్ద బలం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర. దేవుడికి సేవచేయడం అన్నింటికంటే ఎంతో గొప్పది. తిరుమల బాలాజీ అంటే కోట్లాది మంది భక్తుల విశ్వాసం. నమ్మకం. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం. తిరుమలలో 75శాతం పచ్చదనం ఉండేలా చూస్తున్నాం. ఏపీలోని దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. దేవాలయాల్లో గ్రీన్ ఎనర్జీ వినియోగిస్తాం. దేవుడికి సేవచేయడం అన్నింటికన్నా గొప్ప కార్యక్రమం.

ఏపీలోని దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. నిత్యం లక్షలాది మంది భక్తులు అన్నప్రసాదం తీసుకొంటున్నారు. ప్రపంచ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని మనం కోరుకుంటాం. దేశ విదేశాల్లో బాలాజీ ఆలయాలు పెరుగుతున్నాయి. ఇంకా పెరగాలి. దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో మనం ముందున్నాం. దేశంలో యువత ఎక్కువగా ఉండటం మనకు మరో అదృష్టం. 2047 నాటికి మనం నం. 1 లేదా 2కు చేరుకోవాలి. 4 విధానంలో దేశంలో మౌలికవసతులు మరింత పెరగాలి. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచాం. ఏడు నెలల్లోపే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశాం. అర్చకులకు జీతాలు ఇస్తున్నాం. వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నాం. పెద్ద దేవాలయాలకు కమిటీలు వేసి వాటి ద్వారా నిర్వహిస్తున్నాం"అని చంద్రబాబు తెలిపారు.

**ఆలయాలు చూసి విదేశీయుల్లో ఆశ్చర్యం : ఫడణవీస్**

మన దేవాలయాల చరిత్ర ఎంతో పురాతనమైనదని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. "దక్షిణ భారత్‌లోని ఆలయాలు చూసి విదేశీయులు ఆశ్చర్యపోతున్నారు. వేల ఏళ్ల క్రితం ఇలాంటి ఆలయాలు ఎలా కట్టారని అడుగుతారు. దేవాలయాల ప్రాంగణాల్లో ఆనాడు విద్యార్థులకు బోధన జరిగేది. ఇవాళ 55 శాతం మంది పర్యాటకులు ధర్మ పర్యటన చేస్తున్నారు. దేవాలయాలతో మన సంస్కృతి ముడిపడి ఉంది. మన జీవితంలో దేవాలయాల పాత్ర విడదీయరానిది" అన్నారు.

మన సంస్కృతి.. ఆలయ సంస్కృతి: ప్రమోద్ సావంత్

"ప్రయాగ్ రాజ్‌లో కుంభమేళా జరుగుతుంటే తిరుపతిలో ఆలయ కుంభమేళా జరుగుతోంది. రాష్ట్రం, సంస్కృతి, భాష, వేషం వేరైనా మనందరం ఒక్కటే. మన సంస్కృతి ఆలయ సంస్కృతి. సనాతన ధర్మాన్ని ఆచరించడం అందరి కర్తవ్యం. రామ మందిరం నిర్మాణం ప్రతి హిందువుకు ఆకాంక్ష... అలాంటి ఆకాంక్ష మోదీ నేరవేర్చారు. హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి ఇలాంటి సదస్సు ఉపయోగకరం" అని గోవా సీఎం ప్రమోద్ సావంత్ అన్నారు.

# తమిళనాడుతో పెట్టుకుంటే నిప్పుతో చెలగాటమే : ఉదయనిధి స్టాలిన్



**సైదాపేట :** తమిళనాడుతో పెట్టుకోవడమంటే నిప్పుతో చెలగాటం ఆడినట్లేనని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. ఆదివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంలో త్రిభాషా విధానాన్ని మనం రాజకీయం చేస్తున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పటం ఖండించదగ్గ విషయమన్నారు. భాష, జాతి స్పృహ వచ్చిన తర్వాతే తమిళులకు రాజకీయాలు వచ్చాయని తెలిపారు.

తమ నడుముకు సిద్ధాంతం అనే పంచె వచ్చిన తర్వాతే భుజాన పదవి అనే కండువా వచ్చిందని ఉదయనిధి పేర్కొన్నారు. ఆర్థిక హక్కు కోరితే హిందీని అంగీకరించాలని తమిళనాడును బెదిరించడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. తమిళనాడును రెచ్చగొట్టడం నిప్పును తాకడంతో సమానమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చరిత్ర చూస్తే అది మీకు అర్థం అవుతుందన్నారు. అనేక రాష్ట్రాల కలయికతో ఏర్పడేదే కేంద్ర ప్రభుత్వమని, మా పిల్లల చదువు కోసం నిధినే తాము అడుగుతున్నామని తెలిపారు. మీరు ఇచ్చే స్థానంలో, మేము పొందే స్థానంలో ఉన్నట్లు భావించి అహంకారం ప్రదర్శించవద్దన్నారు. తమిళనాడు దీన్ని సహించదని తెలిపారు.

# ఏపీలో పెరుగుతున్న బాల కార్మికులు

**మొదటిపేజీ తరువాయి..** 200 మంది బాల కార్మికుల్ని రక్షించారు. కాగా, అనకాపల్లిలో అయితే ఒకరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆరుగురు, పార్వతీపురం జిల్లాలో తొమ్మిది మంది బాల కార్మికుల్ని గుర్తించారు. అయితే, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఒక్కరు కూడా కార్మికులు లేకపోవడం విశేషం. 14 ఏళ్లలోపు చిన్నారులు బాల కార్మికులుగా మారడానికి ప్రధాన కారణం పేదరికమే. కుటుంబానికి సరైన ఆదాయం లేకపోవడం వల్ల చిన్నారులు పనికెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎయుటిడి (అసోసియేషన్ ఫర్ అర్బన్ అండ్ ట్రైబల్ డెవలప్‌మెంట్) కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు.

**బాల కార్మిక చట్టం..** బాల కార్మిక చట్టం (1986) సవరణ 2016ను ఉల్లంఘించిన వారిని జరిమానా విధించడంతో పాటు జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉంది. బాలకార్మిక ఊబి నుంచి రక్షించబడిన చిన్నారులకు పునరావాసం కల్పించడంతో పాటు విద్యను అందించాలని కూడా ఈ చట్టం పేర్కొంది. ఈ చట్ట ప్రకారం.. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు చిన్నారులను కుటుంబాలకు గానీ, వారికంటూ ప్రత్యేక ఎన్‌జీవోల్లోనూ పునరావాసం కల్పించడం చేశారు. గతేడాదిలో రక్షించిన 2,246 మంది చిన్నారుల్లో 677 మందికి అధికారులు పునరావాసం కల్పించారు. 1,569 మంది చిన్నారులను వారి కుటుంబాలకు అప్పగించారు. విద్యాశాఖతో సంప్రదింపులు జరిపి, ఈ చిన్నారులకు విద్యను అందించే ప్రయత్నం చేస్తున్నామని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ జి. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

# ఏసీ అనేది జబ్బేమో..

**మొదటిపేజీ తరువాయి..** లేదు. ఇలా ఉంటే ప్రజలకు సేవ ఎలా చేస్తారు? అంటూ సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఏసీ అనేది జబ్బేమో! అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇకపై కంఫర్ట్ జోన్లలో ఉండే అధికారులకు కాకుండా, పనితీరు ఆధారంగా పోస్టింగ్‌లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు.

ముఖ్యంగా, రెగ్యులర్ రిక్రూటీలకు కాకుండా పనిచేసే వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టంగా చెప్పారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అధికారుల బదిలీల్లో భారీ మార్పులు ఉండనున్నాయి. పనితీరు తక్కువగా ఉన్నా, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న అధికారులను తప్పించే దిశగా సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతంలో కలెక్టర్ల సమావేశంలో ఫీల్డ్ విజిట్‌లు చేయాలని సీఎం స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. కానీ, యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు తప్ప మిగతావారు ఎవరూ విజిట్‌లు చేయకపోవడంతో సీఎం ఆగ్రహానికి గురయ్యారు. విజిట్ చేయని కలెక్టర్లపై చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నారు.

పోలీసు అధికారులపై కూడా సీఎం ఫోకస్ పెట్టారు. ఇసుక దందాలు, పేకాట నిర్వాహణ వంటి అవినీతి పనుల్లో భాగమవుతున్న అధికారులను తొలగించేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇక సీఎం వ్యాఖ్యలు ఇప్పుడు ఐఏఎస్, ఐపీఎస్ సర్కిళ్లలో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా పనిచేసే వారికి మాత్రమే గుర్తింపు ఉంటుందని సంకేతాలు అందడంతో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ మార్పులు ప్రభుత్వంలో పారదర్శక పాలన తీసుకురావడానికి సీఎం చేస్తున్న ప్రయత్నాలుగా భావిస్తున్నారు. పనితీరు, ఫీల్డ్ విజిట్‌లకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణలో కొత్త పంథా సృష్టించాలనే సీఎం సంకల్పంతో ఉన్నారు. మరి ఈ మార్పులు ఎంతవరకు అమలు అవుతాయో వేచి చూడాలి!

# కుంభమేళాలో మంత్రి నారా లోకేశ్ దంపతులు..

**మొదటిపేజీ తరువాయి..** చేసి, హారతులిచ్చారు. అనంతరం నిజమైన ఆశీర్వచనం లభించిందంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా తన తనయుడు నారా దేవాంశ్‌తో కలిసి కుంభమేళాలో దిగిన సెల్ఫీని షేర్ చేసుకున్నారు. మరోవైపు, ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆదివారం ఒక్కరోజే సాయంత్రం 6 గంటల వరకు 1.36కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది. దీంతో నిన్నటివరకు మొత్తంగా 52.83కోట్ల మంది కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది.

# అప్రమత్తంగా ఉండండి

**మొదటిపేజీ తరువాయి..** అప్రమత్తంగా కూడా ఉండాలని సూచించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పరిస్థితులను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నానని వివరించారు.

కాగా, ఢిల్లీలోని నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్ సహా వివిధ ప్రాంతాల్లో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.0గా నమోదైంది. భూమిలోపల 5 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. ఆ తర్వాత వెంటనే బిహార్ రాష్ట్రంలో మరోసారి భూకంపం సంభవించింది. ఉదయం 8.02 గంటల ప్రాంతంలో ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.0గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రకంపనలకు సంబంధించి ప్రాణ, ఆస్తినష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు.

# 'జీబీఎస్'పై ఆందోళన వద్దు

**మొదటిపేజీ తరువాయి..** తగ్గిపోతుంది. 15 శాతం మాత్రం ఇంజెక్షన్లు ఇవ్వాల్సిన అవసరం వస్తుంది. "రాష్ట్ర వ్యాప్తంగా ఇంజెక్షన్లు సరఫరా చేస్తున్నాం. అనంతపురం, గుంటూరు, కడప, కాకినాడ, రాజమహేంద్రవరం, విశాఖ జీజీహెచ్‌లలో 749 ఇంజెక్షన్లు ఉన్నాయి. అదనంగా మరో 469 ఇంజెక్షన్లు ఉన్నాయి. వీటిలో 425 ఇంజెక్షన్లను లభ్యత లేని ఇతర జీజీహెచ్‌లకు తరలిస్తున్నాం. అవసరం మేరకు అదనంగా ఈ ఇంజెక్షన్లను కొనుగోలు చేస్తాం. ఈ వ్యాధి బారిన పడినవారికి చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నాం.

"ఒక్కో ఇంజెక్షన్ ధర రూ.20వేలు చొప్పున ఉంటుంది. అలాంటివి రోజుకు ఐదు ఇంజెక్షన్లు ఇవ్వాలి. మొత్తంగా ఐదు రోజుల పాటు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఖర్చు గురించి ఎక్కడా ఆలోచించకుండా.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తగినన్ని ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచుతోంది" అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

# ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో..

**మొదటిపేజీ తరువాయి..** సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కల్పవాసీలు ఖాళీ చేసిన గుడారాలలో ఈ మంటలు చెలరేగాయని చెబుతున్నారు. అయితే, అగ్నిమాపక దళం మంటలను అదుపులోకి తెచ్చి అదుపు చేసింది. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం లేదు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో సహాయ, సహాయ చర్యలు కొనసాగుతున్నాయి.

మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం జరగడం ఇదే మొదటిసారి కాదు. దీనికి ముందు కూడా, జాతర ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో అనేకసార్లు మంటలు చెలరేగాయి. మహా కుంభమేళా ప్రారంభమైన 7వ రోజున మొదటి అగ్ని ప్రమాదం జరిగింది. ఆ సంఘటన సెక్టార్ 19 లో జరిగింది. చాలా టెంట్లు కాలిపోయాయి. అలాగే చాలా సిలిండర్లు కూడా పేలిపోయాయి. ఆ తర్వాత ఫిబ్రవరి 9న, సెక్టార్ 9లో నివసిస్తున్న కల్పవాసీల గుడారంలో సిలిండర్ లీకేజీ కారణంగా మంటలు చెలరేగాయి. ఫిబ్రవరి 13న రెండు వేర్వేరు ప్రదేశాలలో మంటలు చెలరేగాయి.

ఈ మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. మరికొన్ని రోజుల్లో మహా కుంభమేళా ముగియనున్న నేపథ్యంలో రోజురోజుకూ భక్తుల తాకిడి పెరుగుతోంది. అయితే మహా కుంభమేళా సందర్భంగా తరచూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటుండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటివరకు మూడు సార్లు మహా కుంభమేళాలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. తాజాగా సోమవారం మరోసారి మహా కుంభమేళాలో అగ్ని ప్రమాదం జరిగింది.

# వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామాలు..

**మొదటిపేజీ తరువాయి..** అనుమతి ఇవ్వాలని దాఖలైన పిటిషన్ కూడా విచారణకు స్వీకరించింది న్యాయస్థానం.. ఈ వ్యవహారంలో ఇరు పక్షాలు నోటీసులు జారీ చేయాలని న్యాయమూర్తి పేర్కొన్నారు.. ఇక, సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీని పదిరోజుల పాటు కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు పోలీసులు. అయితే, రిమాండ్ లో ఉన్న వంశీకి బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు వంశీ తరపు న్యాయవాదులు.. నోటీసులపై రేపు కౌంటర్ దాఖలు చేయనున్నాయి ఇరు వర్గాలు..

ఇక, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.. గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో రంగబాబు అనే వ్యక్తిపై దాడికి పాల్పడిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషన్ వేశారు వంశీ.. ఈ పిటిషన్ హైకోర్టు రేపు విచారణ జరిపే అవకాశం ఉంది.. మరోవైపు.. రేపు వల్లభనేని వంశీని పరామర్శించనున్నారు వైసీపీ అధినేత వైఎస్ జగన్.. విజయవాడ జిల్లా జైలులో కిడ్నాప్ కేసులో రిమాండ్ లో ఉన్న వల్లభనేని వంశీని ఆయన రేపు కలుస్తారు.. ఇప్పటికే వంశీ భార్య పంకజశ్రీని ఫోన్‌లో పరామర్శించిన జగన్ ఆమెకు భరోసా ఇచ్చారు.. వంశీ అరెస్ట్ రోజు జరిగిన పరిణామాలను అడిగి తెలుసుకున్నారు జగన్.. రేపు ఉదయం 10.30కి పలువురు వైసీపీ నేతలతో కలసి ఆయన జైలుకు వెళ్లి ములాఖత్ లో వంశీని పరామర్శించనున్నారు.. మొత్తంగా వల్లభనేని వంశీ కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.

# ఇసుక దందాపై సీఎం రేవంత్ సీరియస్

## తాట తీయాలని అధికారులకు ఆదేశం

**హైదరాబాద్ ప్రతినిధి :** తెలంగాణలో ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు. వాగు కనిపిస్తే చాలు.. తవ్వేస్తున్నారు. రాత్రి, పగలు అన్న తేడాలేకుండా.. యదేచ్ఛగా.. ఇసుక దందాకు తెగపడుతున్నారు. ఈ జిల్లా, ఆ..జిల్లా అన్న తేడా లేకుండా.. ఇసుకాసురులు.. ఇసుక రీచ్‌లను మింగేస్తున్నారు. దీంతో.. సర్కార్ ఖజానాకు గండికొడుతున్నారు. తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్,వరంగల్, ఖమ్మం, నల్గొండ, పాలమూర్ జిల్లాల్లో ఇసుక రీచ్‌లు ఉన్నాయి. వీటిలో ఇసుక తవ్వాలంటే.. టిజీఎండీసీ అనుమతులు అవసరం. ఇసుక కొనుగోళ్ల ప్రక్రియ అంతా టిజీఎండీసీ అద్వర్యంలో అది కూడా ఆన్ లైన్ లో జరగాలి. అయితే.. టిజిఎండీసీ వెబ్ సైట్‌లో ఓపెన్ కాకుండానే.. చాలా చోట్ల ఇసుక తరలిపోతుంది. ఉమ్మడి కరీంనగర్ లోని తాడిచర్ల బ్లాక్ 1, తాడిచెర్ల బ్లాక్ 2, ఖమ్మపల్లి, ఉటూరు. సూర్యాపేట్ జిల్లా వంగమర్తి, ములుగు ఇలా.. ప్రతి ఇసుక రీచ్‌ల నుంచి.. ప్రతి రోజు వందల కొద్ది లారీలు.. ఇసుకను తరలిస్తున్నారు. దొంగ బిల్లు, ఓవర్ లోడ్‌లతో... దోచేస్తున్నారు. ఇలా కోట్ల రూపాయల విలువపై ఇసుకను.. సాండ్ కేటుగాళ్ళు.. దోచుకుంటున్నారు. దీంతో.. ప్రభుత్వ ఖజానాకు రావల్సిని ఆదాయానికి గండి కొడుతుండటంతో.. రేవంత్ సర్కార్ సీరియస్ గా తీసుకుంది.

**దొంగ చాటుగా రవాణా..** ఇసుక ద్వారా.. సర్కార్ కు ఏడాదికి.. 6వేల కోట్లకు పైగా... ఆదాయం రావాల్సి ఉంది. అంతేకాదు.. ప్రభుత్వం ఇందరిమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇసుక అవరం ఎంతో ఉంది. ఇలా విలువైన కొందరు దందాగా చేసుకోవడంపై... సర్కార్ సీరియస్ తీసుకుంది. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమా ఇసుక రవాణపై.. ఉక్కుపాదం మోపాలని డిసైడ్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. గత మైనింగ్ సమీక్షలతో.. ఇందిరమ్మ ఇండ్లుకు ఉచిత ఇసుక ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. దీనికి సంబంధించి అధికారులు ఆదేశాలు కూడా జారి చేశారు. అయినా.. ఇసుక దందా కొనసాగు తుండటంతో.. ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను స్పష్టమైన ఆదేశాలు జారి చేశారు. ఇసుక రీచ్ లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేపట్టాలని ఆదేశించిన సీఎం.. ఇసుక అక్రమ దందాకు పాల్పడుతన్న అక్రమార్కులపై కఠీన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్కార్ ఖజానాకు గండికొడుతున్న వారికి ... సహకరించవద్దని.. ప్రజా ప్రతినిధులకు సైతం గతంలోనే.. సీఎం సూచించన సంగతి తెలిసిందే.


మొత్తానికి.. రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణను అరికట్టకపోతే.. ఇటు ఖజానాకు నష్టం కాకకుండా.. ప్రభుత్వ ప్రాజెక్టుకు సైతం.. ఇసుక కొరత నెలకొనే ప్రమాదం ఉంది. దీంతో అలర్ట్ యిన రేవంత్ సర్కార్.. ఇసుక దొంగల తాటా తీస్తామంటుంది. అయితే.. ప్రతి చోట ఇసుక దోపిడి వెనుక ఉన్న అధికారులు, రాజకియ నాయకుల దందాలకు ఎలా బ్రేక్ వేస్తున్నందో చూడాలి.

## కొత్తపేట పై చిన్న చూపు చూస్తున్న... ప్రభుత్వ అధికారులు...



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** కుప్పం మున్సిపాలిటీ లోని కొత్తపేట మార్కెట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎన్టీఆర్ సుజల వాటర్ ట్యాంకు చెడిపోవడంతో గత ఆరు నెలలుగా నిరుపయోగంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీ మైనార్టీ అధ్యక్షులు అస్లంభాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం కొత్తపేట మార్కెట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎన్టీఆర్ సుజల త్రాగునీరు ట్యాంకర్ చెడిపోయిందని దాని మరవద్దు చేయాలని మున్సిపల్ అధ్యయకారులకు అర్జీ ద్వారా తెలిపిన ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకుపోవడం చాలా బాధాకరమన్నారు. కొత్తపేట వాసులు త్రాగడానికి నీరు లేకుండా ఎన్టీఆర్ కాలనీ, బాయ్స్ హై స్కూల్ వద్ద నుండి నీరు తీసుకురావాల్సి వస్తుందని. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని అధికారులకు తెలిపిన అధికారులు పట్టించుకోలేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఎన్టీఆర్ సుజల వాటర్ ట్యాంక్ ని ఇకనైనా మరమ్మతు చేయలేకపోతే కుప్పం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతామని కుప్పం మండలం మాజీ తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు అస్లాం భాషా తెలిపారు.

## అదుపుతప్పి లోయలో పడ్డ కారు..



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్ ఫిబ్రవరి 17:** అదుపుతప్పి పొలాల్లో బోల్తా కొట్టిన కారు కుప్పం మండలం మల్లనూరు వద్ద ఓ కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. కుప్పం నుంచి మల్లనూరు మీదుగా తమిళనాడుకు వెళ్తున్న షిఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి 30 అడుగుల ఎత్తు నుంచి కింద ఉన్న పొల్లాలో పడిపోయింది. దీని గమనించిన స్థానికులు కారులో ప్రయాణిస్తున్న ముగ్గురిని బయటికి తీశారు. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానికులు తెలిపారు.

## యాసిడ్ దాడిలో గాయపడిన గౌతమి తల్లి తండ్రులను... పరామర్శించిన ఎమ్మెల్యే నల్లారి




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** అన్నమయ్య జిల్లా పీలేరు ఇటీవల ప్రేమోన్మాది గణేష్ యాసిడ్ దాడిలో గాయపడి బెంగళూరులో చికిత్స పొందుతున్న యువతి గౌతమి తల్లి దండ్రులను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరామర్శించారు. గుఱ్ఱం కొండ మండలం నడిమి కండ్రిగ గ్రామం ప్యారంపల్లికి చేరుకొని దంపతులు జనార్ధన్ రెడ్డమ్మను యాసిడ్ దాడిలో గాయపడ్డ యువతి గౌతమి ఆరోగ్యంపై ఆరా తీశారు. విచక్షణా రహితంగా కత్తితో పొడిచి, యాసిడ్ దాడికి పాల్పడ్డ నిందితుడు గణేష్ ని కఠినంగా శిక్షించాలని పోలీసు వారిని ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. దాడిలో గాయపడ్డ యువతి గౌతమిని సంపూర్ణంగా వైద్యం అందించడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికితీసుకో వెళ్ళి తగిన సహాయ సహ కారాలు అందజేస్తామని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.

## దేవలంపేట గ్రామ ప్రజలకు శుభవార్త!



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:**
దేవలంపేట గ్రామ ప్రజల ప్రయాణ సౌక ర్యాన్ని మెరుగుపరచేందుకు,ఎమ్మెల్యే & ప్రభుత్వ విప్ డాక్టర్ బి.ఎస్ థామస్ మార్గదర్శకంలో, ఆర్టీసీ ఆర్ ఎం చిత్తూరు కి వినతిపత్రం సమర్పించిన వెదురుకుప్పం మండలం దేవలంపేట తెలుగు దేశం యువ నాయకులు భాష్యం సతీష్ నాయుడు. ఈ వినతిలో:మొరవ నైట్ హాల్ట్ బస్సును వెదురుకుప్పం ( మండల హెడ్ క్వార్టర్) వరకు విస్తరించడం, దేవలంపేట మీదుగా బెంగళూరుకు నేరుగా బస్సు నడిపించడం, తగ్గించిన బస్సు సర్వీసులను పునరుద్ధ రించడం,ఆర్ యం యం జగదీష్ , సాను కూలంగా స్పందించారు. సహకరించిన అందరికీ ధన్యవాదాలు!

# కష్టపడి చదివితే భవిష్యత్తు బంగారం ..



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** స్థానిక యువ చార్టెడ్ అకౌంటెంట్ కొమ్మినేని కుషాల్ లక్ష రూపాయల పైన విలువచేసే చార్టెడ్ అకౌంట్స్ పుస్తకాలు ప్రభుత్వ కళాశాల లైబ్రరీకి వితరణ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ దశలో కష్టపడి చదివితే భవిష్యత్తుకు బంగారు బాటలేస్తారని స్థానికుడు కుప్పం వాస్తవ్యుడు యువ చార్టెడ్ అకౌంటెంట్ కొమ్మినేని కుశాల్ విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు.సోమవారం రోజు ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో సిఏ కోర్స్ గురించి అవగాహన కార్యక్రమంలో స్థానిక యువ చార్టెడ్ అకౌంటెంట్ కొమ్మినేని కుషాల్ మాట్లాడుతూ సి ఏ కోర్సు చాలా కష్టమైన కోర్స్ అయినను బాగా ఇష్టపడి చదివితే సి ఏ కోర్సు పాస్ అవ్వడానికి చాలా అవకా శాలు ఉన్నాయని పేర్కొన్నారు.యువ చార్టెడ్ అకౌంటెంట్ కుషాల్ స్థానిక ఆర్టీసీ కార్మిక నాయకుడు బలరాం కుమారుడు, అతి చిన్న వయసులోనే తక్కువ కాలంలో సి ఏ కోర్సు పూర్తి చేసి కుప్పంలో ప్రాక్టీస్ చేస్తూ విద్యార్థులకు సీఐ కోర్సులను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తూ స్థానిక విద్యార్థులను సి ఏ కోర్సు చేయుటకు ప్రోత్సహిస్తున్నాడు, ఈ సందర్భంగా కమ్మినేని కుషాల్ తను లక్ష రూపాయల పైన విలువ చేసే సీఏ కోర్సు కు సంబంధించిన అకౌంట్స్ పుస్తకాలను, మెటీరియల్స్ ను పేద వెనుకబడిన విద్యార్థుల సౌకర్యం ప్రభుత్వ వృత్తి విద్య కళాశాల లైబ్రరీకి విరాళంగా అందించాడు, ఈ సందర్భంగా స్థానిక ప్రిన్సిపాల్, అధ్యా పకులు విద్యార్థులు అతన్ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి స్వరణ్ అధ్యాపకులు జగదీష్ బాబు కార్తీక్ త్రివిక్రమ్ కుమార్ ఆర్టీసీ కార్మిక నాయకులు బలరాం ఆర్ సి రెడ్డి పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అందరూ...

# సహకరించాలి : ఎంపీపీ సరిత




**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి17:** మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసిమెలిసి అభివృద్ధికి సహకరించాలని ఎస్ఆర్ పురం ఎంపీపీ సరిత అన్నారు సోమవారం ఎస్ఆర్ పురం మండల కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరిత అధ్యక్షతన నిర్వహించారు.ఈ సంద ర్భంగా అన్ని శాఖల అధికారులు వారి అభి వృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు. అలాగే వేసవిలో త్రాగు నీరు ఎక్కడైనా ఇబ్బంది ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తెలియజేసిన వెంటనే త్రాగునీరు కల్పిస్తా మని ఎంపీడీవో మోహన మురళి తెలి పారు. అలాగే రెవెన్యూ సమస్యలు ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని తాసిల్దార్ లోకనాథ పిళ్ళై తెలిపారు అలాగే ఈవో పీఆర్డి కోదండరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో పారిశుధ్య కార్య క్రమాలు సక్రమంగా నిర్వహించ వలెనని అదేవిధంగా నీటి ట్యాంకులు 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయవలెనని పరిశుభ్రమైన త్రాగునీరు అందించవలెనని తెలిపినారు, మరియు ఎస్ డబ్ల్యు పి సిసెంటర్లో అన్నీ కూడా ఫిబ్రవరి ఎవరినాటికి పూర్తిస్థాయిలో పనిచేయవలెనని మరియు తడి చెత్త పొడి చెత్త సేకరించి తద్వారా ఘన వ్యక్త పదార్థాల నిర్వహణ కేంద్రాలకు తరలించి వాటి ద్వారా వర్మి కంపోస్టు మొదలైన తయారు చేయవలసినదిగా సర్పంచులను కోరడం జరిగింది, మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి సారించి ఎక్కడ కూడా చెత్త లేకుండా చెత్త రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్ద వలయునని అదేవిధంగా 15 రోజులకు ఒకసారి నీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయించి ప్రజలకు శుభ్రమైన త్రాగునీరు అందించవలసినదిగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రసాద్ రెడ్డి వ్యవసాయ అధికారి నర్మదా ఏపిఎం రోజా ఏపీవో చంద్రశేఖర్ పశు వైద్యాధికారి విద్య శ్రీ విద్యుత్ శాఖ ఎంఈఓ అరుణాచలం రెడ్డి ఎంఈఓ సబర్మతి. ఆర్డబ్ల్యూసీ కుమార్ పి ఆర్ ఏ ఈ సునీల్ సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ రోడ్డు పూర్తి చేయండి

## అఖిలపక్ష నాయకులు డిమాండ్

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** అన్నమయ్య జిల్లా పీలేరు ఫ్లైఓవర్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేసి వచ్చే దుమ్ము ధూళి నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడా లని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్న ఏమి ప్రయోజనం లేక పోవడంతో ఈరోజు స్థానిక అంబేద్కర్ కూడలిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఫ్లై ఓవర్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయకు న్నా పర్వాలేదు కనీసం అండర్ పాస్ రోడ్డు లైన్ లు పూర్తిచేసి ప్రజల ఆరోగ్యాన్ని, వాహనదారులు ఇబ్బందులను, వ్యాపార స్తులను ఆ వచ్చే దుమ్ము ధూళినీ అరికట్టి వారిని కాపాడాలని సిపిఐ సిపిఎం,కాంగ్రెస్, షాప్ యజమానులు కలిసి నిరసనతెలియ జేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ పీలేరు నియోజకవర్గ టి ఎల్ వెంకటేష్ సిపిఎం నాయకులు ధనవాసి వెంకట రామయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల నుండి ఫ్లై ఓవర్ రోడ్డు పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుండడంతో వాహ నదారులు,ప్రయాణికులు షాపు యజమా నులు, వ్యాపారాలు జరగక బాడుగులు, వేలకు వేలు కట్టలేక ఇబ్బందులు పడడమే గాక ఆ వచ్చే దుమ్ము, ధూళి పీల్చుకొని, ఆస్మాలాంటి, శ్వాస కోశ వ్యాధులు, బారిన పడి ఇబ్బంది పడుతున్నారని అనేకసార్లు విన్నవిచ్చు కున్న వారి వ్యవహార శైలి దున్నపోతు మీద వర్షం పడుతుంది అన్న చందంగా ఉండటంతో ఈరోజు ఈ విధంగా నిరసన తెలియజేయడం జరిగిందని వారు అన్నా రు.అండర్ పాస్ రోడ్లు కనీసం రెండు ఇంచి ల తార్ తో అన్న వేసి ప్రజల ఆరో గ్యాన్ని కాపాడాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో షాపు యజమానులు ప్రజలు పాల్గొన్నారు.



# ఎద్దుల పోటీలలో 50116 గెలిచిన... శాంతిపురం రాయల్ రాకెట్





**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం ఖాళీగానూరు గ్రామంలో ఆదివారం అతి వైభవంగా ఎద్దుల పోటీలు నిర్వహించారు. ఈ ఎద్దుల పోటీలకు రాష్ట్రం నుండి నే కాకుండా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి సుమారు 500 ఎద్దులు వచ్చి పాల్గొన్నాయి ఈ పోటీలలో మొదటి బహుమతి శాంతిపురం రాయల్ రాకెట్ ఎద్దు నరేష్ సురేష్ సోము అనే రైతు ఎద్దు 5.23 సెకండ్లలో పరిగెత్తి మొదటి బహుమతి గెలుచుకుంది పలువురు నరేష్ సురేష్ ను అభినందించారు.

## కుంభాభిషేక పూజా కార్యక్రమంలో... పాల్గొన్న కిషన్ చంద్



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** సోమవారం రోజు మంగుంట గ్రామంలో శ్రీకృష్ణ దేవాలయ కుంభాభిషేక పూజా కార్యక్రమంలో కుంబాభిషేకానికి విచ్చేసిన గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ ని గ్రామస్తులు గుడిలో పూజా కార్యక్రమం చేసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు హిమా చలపతి రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయ కులు మంగుంట బూత్ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి,మండల యువత అధ్యక్షులు చంద్ర బాబు రెడ్డి, జనసేన పార్టీ నాయకులు చందు,సొసైటీ సీఈవో రాజా రెడ్డి, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మధు, గ్రామస్తులు మహిళలు,పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మండలంలోని సమస్యలు పరిష్కరించండి



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** వరదయ్యపాలెం మండలంలోని పలు సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా తిరుపతి జిల్లా కలెక్టర్ కు, వరదయ్యపాలెం మండల బిజెపి అధ్యక్షుడు ఢిల్లీ ప్రకాష్ విన్నవించారు. ఇందులో భాగంగా శాతంబేడు పెండింగ్ రోడ్డును వేయాలని,వరదయ్యపాలెం మీదుగా అధిక బరువుతో కూడిన వాహనాలు ఎక్కువగా వెళ్లడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని వాటిని నియంత్రించాలని,ఇందిరానగర్ గ్రామంలోని రెవెన్యూ భూములను గ్రామనత్తం కింద నమోదు చేయాలని, ఇల్లులు కట్టుకోవడం కోసం పొజిషన్ పట్టాలు అందజేయాలని, రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించి రైతులకు మేలు చేకూర్చాలని,సచివాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,రేషన్ బియ్యం అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వినతిపత్రం లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## సత్యవేడు ఇంచార్జ్ తహసీల్దారుగా... రాజశేఖర్ బాధ్యతలు



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** తిరుపతి జిల్లా సత్యవేడు ఇంచార్జ్ తహసిల్దార్గా రాజశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ తహసిల్దార్గా పనిచేస్తున్న టీవీ సుబ్రహ్మణ్యం డిప్యుటేషన్ ఉత్తర్వులపై జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు.ఈ నేపథ్యంలో వరదయ్యపాలెం తహసిల్దార్గా పని చేస్తున్న రాజశేఖర్కు సత్యవేడు తాసిల్దార్గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ క్రమంలో సత్యవేడు ఇన్చార్జ్ తహసీల్దారుగా రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

## హామీలు నెరవేర్చకుంటే... తప్పదు ఉద్యమం : అంగన్వాడీలు





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** శ్రీకాళహస్తి అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చకుంటే మరో చారిత్రాత్మక ఉద్యమం చేస్తామని సిఐటియు నాయకులు అన్నారు. అంగన్వాడీలను విస్మరించిన జగన్ ప్రభుత్వానికి గత ఎన్నికల్లో ఏ గతి పట్టిందో కూటమి ప్రభుత్వానికి సైతం ఆ పరిస్థితి ఎదురవ్వడం ఖాయమని హెచ్చరించారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సోమవారం సిఐటియు అనుబంధ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన ఓడ మల్లన్న సామెతను గుర్తు చేస్తోందని విమర్శించారు. అంగన్వాడీల హామీలపై నీళ్లొదిలిన జగన్ కు వ్యతిరేకంగా అంగన్వాడీలు 42 రోజులపాటు చారిత్రక ఉద్యమం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం సైతం అంగన్వాడీలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి కాలయాపన చేస్తోందంటూ మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీల వేతనాలు పెరుగుదల గురించి ఇతర సమస్యల గురించి చర్చించాలన్నారు. 11 రకాల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, రేవతి, మల్లీశ్వరి, మాధవి, నాగరాజమ్మ, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మూడు అవార్డులు సాధించిన...
## శివసాయి యోగా సెంటర్




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** శ్రీకాళహస్తి గత నెల 24, 25, 26 తేదీల్లో బెంగళూరు శివ జ్యోతి యోగా కేంద్రం వారి ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా లో భాగంగా 14వ యోగోత్సవ కార్యక్రమం 2025 వర్చువల్ ఆన్లైన్ పద్ధతిలో యోగాసన పోటీలు జరిగినది. శ్రీకాళహస్తి లోని శివసాయి యోగ సెంటర్ మాస్టర్ అయిలం సుజాత యోగా వృక్ష అవార్డును,విద్యార్థులు సాన్విత సూర్యకుమార్, ప్రియదర్శని యోగ ప్రతిభ అవార్డులు సాధించారు. యోగ మాస్టర్ అయిలం సుజాత మాట్లాడుతూ యోగ వల్ల మన ఆరోగ్యంఉల్లాసంగా,ఉలాత్సాహంగా ఉంటుంది. అలాగే జ్ఞాపకశక్తి మెరు గుపడుతుంది.కావున ప్రతి ఒక్క యోగాను అభ్యసించాలని కోరారు. అలాగే అవార్డులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక , ఆంధ్ర రాష్ట్ర యోగ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే...
## కఠిన చర్యలు తప్పవు
### : ఎస్ఐ హరిప్రసాద్







**శ్రీ సిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం సాయంత్రం శ్రీసిటీ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెల్మెట్ లేని వాహనాదరులకు అపారద రుసుము విధిస్తూ ఇంకోసారి తప్పనిసరిగా హెల్మెట్ లైసెన్స్ ఉండాలని సూచించారు.ఈ తనిఖీల్లో భాగంగా ద్విచక్ర వాహనాదరులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వారికీ ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రయాణికులు క్షేమంగా వాళ్ళ వాళ్ళ ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు.ఈ తనిఖీల్లో శ్రీసిటీ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో తమ సిబ్బంది ముత్తు, హరిబాబు,సుస్మిత, పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో గైడ్ కెప్టెన్...
## శిక్షణ ప్రారంభం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** శ్రీకాళహస్తి సరస్వతి బాయ్ పురపాలక ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తిరుపతి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో గైడ్ కెప్టెన్ బేసిక్ శిక్షణ ప్రారంభం అయ్యింది.జిల్లా విద్యాశాధికారి కె.వి.ఎన్. కుమార్ ఆదేశాల మేరకు నేటి నుండి 23వ తేదీ వరకు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 42 మంది మహిళా ఉపాధ్యాయులు, పిఇటిలు పాల్గొన్నారు. శిక్షకులుగా శకుంతలమ్మ, జిల్లా కార్యదర్శి ఎం. జయరాం, జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, రాష్ట్ర సహాయ కార్యనిర్వాహ కమీషనర్ టి. కోటేశ్వరరావు, జిల్లా గైడ్ కార్యనిర్వాహక కమీషనర్ సతీ సావిత్రి, సహాయ కమీషనర్ పార్వతి, యూత్ చైర్మన్ అజారుద్దీన్, స్కౌట్ మాస్టర్ హేమకుమార్ పాల్గొన్నారు.



# భారతీయ అంబేద్కర్ సేన శాంతిపురం నూతన కమిటీ నియమాకం...

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** బాస్ శాంతిపురం మండల అధ్యక్షులుగా జై చంద్ర, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, బాబాసాహెబ్ అంబేద్కర్,కళలు ఘన సమాజం కోసమే భారతీయ అంబేద్కర్ సేన ప్రయాణం..భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పి టి యం శివప్రసాద్ ఆదేశాల మేరకు, బాస్ రాష్ట్ర కన్వీనర్ యు గణపతి గారి సూచనల మేరకు,శాంతిపురం భారతీయ అంబేద్కర్ సేన మండల కమిటీని నూతనంగా ఎన్ను కున్నారు. మండల అధ్యక్షులుగా జై చంద్ర, గౌరవ అధ్యక్షులుగా చంద్రప్ప,ఉపాధ్యక్షు లుగా హరీష్,ప్రధాన కార్యదర్శిగా నాగ రాజు, కోశాధికారిగా కళ్యాణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాగభూషణం,గంగాధరం ను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ బాలకృష్ణ హాజరయ్యారు. సభ అధ్యక్షులుగా కుప్పం నియోజక వర్గం ఇంచార్జ్ మహేష్ నిర్వహిం చారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ,భారతీయ అంబే ద్కర్ సేన 13 సంవత్సరాల సుదీర్ఘ ప్రయా ణంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడిందని చెప్పారు. 2013లో ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్తు ప్రభుత్వం కల్పించాలని, వేలాది మందిని సేకరించి చిత్తూరు కలెక్టరేట్ ముం దు గౌరవ పిటిఎం శివ ప్రసాద్ గారి నాయ కత్వంలో ఆమరణ నిరాహార దీక్ష కార్యక్ర మాన్ని నిర్వహించి. అప్పుడు ఉన్నటు వంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు, కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి దళితులకు ఉచిత విద్యు త్ ని అమలు చేయించిన చరిత్ర భారతీయ అంబేద్కర్ సేన దే అని గుర్తు చేశారు.అనేక ఉచిత గుండె వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్యశ్రీ ద్వారా సుమారు 500 మందికి పై చిలుకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించిన ఘనత భారతీయ అంబేద్కర్ సేన దే అని ప్రశంసలు కురిపించారు. అదే విధంగా ఎక్కడ కుల ధురాహంకార హత్య లు జరిగిన, ఎక్కడ దళితులను వివక్షత, వెలువేతులకు గురైన, భారతీయ అంబే ద్కర్ సేన వారికి ఈ 13 ఏళ్ల సుదీర్ఘకాలం లో అండగా నిలిచిందని గుర్తు చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సమాజం కోసం, కుల నిర్మూలన కోసం, అహర్నిశలు భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పీ టీ యం శివ ప్రసాద్,నాయకత్వంలో పోరాడమని, భవి ష్యత్తులో కూడా పోరాడుతామని, చెప్పు కొచ్చారు. నూతన కమిటీకి ఎన్నికైన ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పంచాయతీ కమి టీలు గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో



నియ మించాలని, ఐక్యతతో విశ్వాసంతో ముందుకెళ్లాలని దిశా నిర్దేశం అందించారు. బాస్ జిల్లా నాయకులు శంకరప్ప మాట్లా డుతూ, సామాజికంగా హార్దికంగా వెనుక బడి ఉన్న ప్రజల అభ్యున్నతి కోసం పోరా డాలని, భవిష్యత్తులో ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎన్ని ఆటంకాలు ముందుకొచ్చిన సమర్థవంతంగా ఎదుర్కొని రాజ్యాంగ బద్ధంగా ముందుకు సాగాలని, పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో బాస్ కార్య నిర్వా హకులు, మునెప్ప, ధన శేఖర్, బాబు, మనీ, శ్రీనివాసులు, నిజానందం, బాస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలను అరికట్టుటకు సూచనలపై...
## వీడియో, ఆడియో, గోడపత్రాలు మరియు కరపత్రాలు ఆవిష్కరణ
### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి




**కడప, ది, ఫిబ్రవరి, 17:-** విద్యుత్ ప్రమాదాలను అరికట్టుటకు సూచనలపై వీడియో, ఆడియో, గోడపత్రాలు మరియు కరపత్రాలను సోమవారం కడప, కలెక్టరేట్ సభా భవన్ లో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టుటకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు వీడియో, ఆడియో, గోడ పత్రాలు మరియు కరపత్రాలు దోహదపడతా యని తెలియజేశారు. కేబుల్ నెట్వర్క్ టీవీల ద్వారా ప్రొజెక్టర్ల ద్వారా విద్యుత్ భద్రత నియమాల వీడియో ప్రదర్శించడం వలన ఆకర్షణీయంగా మరియు అర్థం చేసుకోవడానికి సులభంగా ఉంటుంది కాబట్టి విద్యుత్ ప్రమాదాల పై ప్రజలలో అవగాహన మరింత పెంచగలిగి విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు. ప్రతి ఇంటికి విధిగా ఎర్తింగ్, ప్రమాణాలు కలిగిన విద్యుత్ పరికరాలను ముఖ్యంగా వ్యవసాయ బోర్ల వద్ద భద్రత నియమాలు మరింత విధిగా పాటించాలని అతుకులు లేని వైర్లను ఉపయోగించాలని తెలియజేశారు. అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయి, కావున ఒక్క క్షణం ఆలోచించి విద్యుత్ భద్రతా నియమాలు విధిగా పాటించి విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇటీవల కాలంలో జిల్లాలో జరిగిన విద్యుత్ ప్రమాదాలు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని మరియు బాధిత కుటుంబాలను శోకసంద్రంలో ముంచెత్తిందని తెలియజేస్తూ మన సమాజ భద్రత మరియు శ్రేయస్సు అత్యంత ముఖ్యమైనవని మరియు మన ఇల్లు మన పరిసరాలు విద్యుత్ ప్రమాదాల నుండి సురక్షితంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రాణం చాలా విలువైనదని ఒక ఇంటి పెద్దని కోల్పోతే ఆ కుటుంబ సభ్యులు పడే వేదన ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇలా ప్రతిదానిపై ప్రభావం చూపుతుందని గుర్తించి ప్రమాదాల నివారణ లక్ష్యంగా విద్యుత్ భద్రత నియమాలు పాటించి విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ భద్రతా నియమాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమము లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ మరియు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్, ఎపిటీఎస్ ఎస్ ఐ ఎస్.లు మధుసూదన్ రెడ్డి, హుస్సేన్ బాషా, అసిస్టెంట్ ఇంజనీర్ నీరజ, శ్రీధర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త సమ్మె ఒప్పందాల హామీలకు...
# జీవోలు జారీ చేయాలి

**బద్వేల్ ది ఫిబ్రవరి17:** అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26,000/- ఇవ్వాలి సమస్యల పరిష్కారానికై సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా సిడిపిఓ కి వినతి పత్రం సమర్పించిన యూనియన్ నాయకులు 2025 ఫిబ్రవరి 17వ తేది అనగా సోమవారం నాడు స్థానిక బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం 42 రోజులపాటు నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాల హామీలకు జీవోలు జారీ చేయాలని మరియు ఇతర సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సిడిపిఓ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె .లక్ష్మీదేవి మాట్లాడుతూ అంగన్వాడి,మినీ అంగన్వాడీ,హెల్పర్స్ పేద ప్రజలకు ఆహారం ,విద్య అందించడానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని ,కరోన కాలంలో కూడా ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వంటి అనేక సేవలు చేశారని,అటువంటి వర్కర్లకు కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కరోనా సోకి వందలాదిమంది స్కీమ్ వర్కర్లు చనిపోయిన కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, నెలకు 26,000/- రూ, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 05 లక్షలు వేతనం లో సగం పెన్షన్ ఇవ్వాలని ,మరణించిన వారికి 50 లక్షల బీమా పథకం అమలు చేయాలని, మెనూ చార్జీలను పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్ ను సరఫరా చేయాలని, అంగన్వాడి వర్కర్లను ఎఫ్ఆర్ఎస్ విధానం నుండి మినహాయించాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్లకు ప్రమోషన్ల నిబంధనలు రూపొందించాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామన్న ముఖ్యమంత్రి గారి మాటను నిలబెట్టుకోవాలని, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బద్వేల్ ప్రాజెక్టు పరిధిలో సాంకేతిక కారణాలవల్ల నిలిచిపోయిన అంగన్వాడీ వర్కర్స్ యొక్క వేతనాలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న సీమంతపు బిల్లులను చెల్లించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, నూతన పోషన్ ట్రాకర్ యాప్ ను రద్దు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య, విద్య, పోషకాహార సర్వీసుల ప్రైవేటీకరణ విరమించాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని, సార్వత్రిక ఆరోగ్య హక్కు కోసం చట్టం చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని కోరుతూ గత సంవత్సరం 42 రోజులపాటు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె సందర్భంగా ఆనాడు సమస్యలన్నిటిని పరిష్కారం చేస్తామని వ్రాతపూర్వకంగా ఒప్పందం చేసుకొని నేటికీ ఏడాది పూర్తయినప్పటికీ హామీలకు సంబంధించిన జీవోలను జారీ చేయడంలో నూతన కూటమి ప్రభుత్వం జాప్యం చేయడం తగదని ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి అవసరమైన చర్యలను ప్రారంభించాలని లేనిపక్షంలో రానున్న కాలంలో మరో రాష్ట్ర వ్యాప్త పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, పట్టణ నాయకులు సగిలి రాయప్ప, గంప సుబ్బారాయుడు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షుడు ఎస్.ఎం షరీఫ్ అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కె. సుభాషిని ప్రధాన కార్యదర్శి ఆర్.హుస్సేనమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు సత్యవతి, కళావతి, విజయమ్మ, తులసమ్మ, వెంకట నరసమ్మ, వసంతమ్మ, శ్రీలత, లీలావతి, కళావతి, కృష్ణవేణి, ప్రవీణ, ఉమాదేవి, లక్ష్మీ నరసమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు సలాం



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 17:** సోమవారం ఉదయం విమల అనే మహిళ తిరుపతి బస్టాండ్ నుంచి ఆటో ఎక్కి తన పర్స్ ఆటోలో పోగొట్టుకొని వెళ్లిపోయింది అదే ఆటోలో ప్రయాణిస్తున్న వరదయ్యపాలెం మండలానికి చెందిన ఎస్.కె మీర్జాన్ భాష ఆటోలో ఉన్నటువంటి పర్సును గమనించి తీసుకొని వాటిలో ఉన్నటువంటి డబ్బులను ఆధార్ కార్డు రేషన్ కార్డు డబ్బులు ?8500 పరిశీలించి ఈ విషయాన్ని ఆర్సిపురం ఎస్సై కు తెలియజేపరచగా ఆధార్ కార్డు పై ఆధార్ కార్డు పై వివరాలు సేకరించి బాధిత మహిళ విమలకు మరీ వారి భర్తకు ఫోన్ ద్వారా తెలియపరచి తిరుపతి %వాడూ% అడిషనల్ ఎస్పీ కే రవి మనోహర చారి ఆధ్వర్యంలో బాధితులకు డబ్బులు పర్సును స్వాధీన పరచడమైనది.

## దేశ ప్రతిష్టను దిగజార్చే చర్యను...
## ప్రతి ఒక్కరూ ఖండించాలి
### - ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు ఎంబడి ఈశ్వర్

**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 17:** తమిళనాడులో దళిత విద్యార్థిపై జరిగిన అమానుషఖండను ప్రజాస్వామ్యవాదులు, మానవతా వాదులు, సామాజిక అభ్యుదయఎాదులు సామూహికంగా నిరసించాలని ఎంఈ ఎఫ్ కడప జిల్లా నాయకులు యంబడి ఈశ్వర్ అన్నారు. తమిళనాడు లో దళిత విద్యార్థి బుల్లెట్ నడుపుతున్నడని శివగంగ జిల్లాలో డిగ్రీ మూడో సంవత్సరం విద్యార్థి అయ్యస్వామిని సహ విద్యార్థులు కత్తులతో దాడి చేసి చేతులు నరకడం అనే అమానుష్య చర్యను తీవ్రంగా ఖండించాలని తెలిపారు. ఇలాంటి చర్యలు దేశం యొక్క ప్రతిష్టను విలువను దిగజార్చుతాయని అన్నారు. ప్రపంచం శాస్త్ర, సాంకేతిక రంగాలలో విద్యాపరంగా ఉన్నత స్థితిలోకెళుతూ ఉంటే, మన దేశం ఇంకా కుల మత వివేక్షలతో వెనుకబాటుతనాన్ని గురవుతుందని అన్నారు. ఇటువంటి అమానుష సంఘటనలు అందరు ఖండించాలి అన్నారు.

## ప్రాథమిక పాఠశాలను...
## అక్కడే కొనసాగించాలి
### - ఎస్ఎఫ్ఐ



**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 17 :** పోరుమామిళ్ల మండలంలోని ఇందిరానగర్ గ్రామానికి చెందిన ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతులు చదువుతున్న విద్యార్థను వేరే పాఠశాలకు తరలించే విధానాన్ని మార్చుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. సోమవారం కడప నగరంలోని డీఈఓ ఆఫీస్ నందు %బా.ఙ% మునీర్ ఖాన్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా పాఠశాలలో సొంత ఊరులోనే ఉంటూ ఎంతో మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించి పై చదువుల కోసం వెళ్లడం జరుగుతుంది. కాగా ఈ మధ్యకాలంలో జీ.ఓ నెంబర్ 117 విధానాన్ని దొడ్డి దోవన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. పోరుమామిళ్ల మండలంలోని ఇందిరానగర్ పాఠశాలను 3,4,5 తరగతుల విద్యార్థులను కొత్రపాటి పల్లి గ్రామానికి పాఠశాలకు తరలించే విధానాన్ని మార్చుకోవాలి. ఇలా జిల్లాలోని 8 ప్రాథమిక పాఠశాలల తరలించే విధానాన్ని ఉపసవరించుకోవాలి. అదేవిధంగా పాఠశాలలో మార్చిన చిన్న వయస్సు విద్యార్థులు దూర ప్రాంతాల రాకపోకల సమయంలో ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయి. కావున ప్రాథమిక పాఠశాలలను తరలిస్తే విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు జాలా సుమంత్ , నగర నాయకులు ఉదయ్ లు తదితరులు పాల్గొన్నారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036